ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 1 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 12 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## ఆర్టీఐ కింద ఎలక్టోరల్ బాండ్స్ డేటాను అందించలేం

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టీకరణ**

**ఎలక్టోరల్ బాండ్ల డేటా ఈసీకి వెల్లడికి నిరాకరణ**

2లో..

# కవిత మళ్లీ అరెస్ట్

## జైల్లో ఉండగానే అరెస్ట్ చేసిన సీబీఐ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కాం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తో పాటు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తీహార్ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్న కవిత మరోసారి అరెస్ట్ అయ్యారు. ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో వున్న కవితను తాజాగా సిబిఐ అరెస్ట్ చేసింది. దేశ రాజధాని న్యూడిల్లీలో ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో వుంది... అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి. అధికారంలోకి రాగానే డిల్లీలో కొత్త లిక్కర్ పాలసీని తీసుకువచ్చింది ఆప్ సర్కార్. ఈ పాలసీ ప్రకారం మద్యం రిటైల్ అమ్మకాలను ప్రభుత్వం కాకుండా లైసెన్స్ కలిగిన ప్రైవేట్ వ్యక్తులు చేపట్టేలా పాలసీని రూపొందించారు. దీంతో డిల్లీ ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగింది. అయితే ఈ లిక్కర్ పాలసీలో భారీ అవకతవకలు జరిగినట్లు డిల్లీ చీఫ్ సెక్రటరీ నరేష్ కుమార్ ఆరోపణలతో దుమారం రేగింది. డిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా ఈ లిక్కర్ పాలసీ వ్యవహారంపై సిబిఐ ఎంక్వయిరీకి ఆదేశించారు. దీంతో వెనక్కితగ్గిన కేజ్రీవాల్ సర్కార్ నూతన లిక్కర్ పాలసీని వెనక్కి తీసుకుంది. నూతన లిక్కర్ పాలసీపై కేజ్రీవాల్ సర్కార్ వెనక్కి తగ్గినా సిబిఐ విచారణ మాత్రం కొనసాగింది. ఈ క్రమంలోనే డిల్లీ ప్రభుత్వ పెద్దలు, సౌత్ గ్రూప్ పేర్లు బయటకు వచ్చాయి. డిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి సిసోడియాతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ, వ్యాపార ప్రముఖుల పేర్లు బయటకు వచ్చారు. సౌత్ గ్రూప్ లోని బిఆర్ఎస్ నాయకురాలు కవిత, వైసిపి నేత మాగుంట శ్రీనివాసులు, అరబిందో ఫార్మా యజమాని శరత్ రెడ్డితో పాటు మరికొందరు డిల్లీ లిక్కర్ స్కాంతో సంబంధం కలిగివున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించారు. డిల్లీ సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, కవిత లతో పాటు అనేకమందిని సిబిఐ విచారించింది.

డిల్లీ లిక్కర్ స్కాంలో ఆర్థిక అవకతవకలు జరిగినట్లు గుర్తించి ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. లోతుగా విచారణ జరిపిన ఈడి చాలారోజుల క్రితమే డిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసింది. ఇటీవల డిల్లీ సీఎం కేజ్రీవాల్, తెలంగాణ మాజీ సీఎం కూతురు కవితను అరెస్ట్ చేసింది. వీరిద్దరికి కోర్టు రిమాండ్ విధించడంతో జైల్లో రిమాండ్ ఖైదీగా వున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పీఏ బుచ్చిబాబును అరెస్ట్ చేసిన ఈడి అతడి నుండి కీలక సమాచారాన్ని సేకరించింది. అప్రూవర్ గా మారిన అతడు ఈ లిక్కర్ పాలసీలో కవిత పాత్ర వుందని నిర్దారించాడు. ఈ సౌత్ గ్రూప్ లోని కవిత, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవ, శరత్ రెడ్డి తరపున అరుణ్ పిళ్లై, అభిషేక్ బోయినిపల్లి, బుచ్చిబాబు డిల్లీ ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపారు. ఆప్ నేతలు మనీష్ సిసోడియా,

..మిగతా 2లో



## ఘనంగా రంజాన్ వేడుకలు

### భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు

హైదరాబాద్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం):దేశవ్యాప్తంగా,తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముస్లింలు మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముస్లింలు మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.చిన్నాపెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.హైదరాబాద్ లోని మీర్ ఆలా ఈద్గా, చార్మినార్,మక్కా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి..రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.సనత్నగర్లో వేడుకలకు భారాస ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.ఆదిలాబాద్లో సామాన్యులతో కలిసి జిల్లా ఎస్పీ ఆలం ప్రార్థనలు చేశారు.ఢిల్లీలోని జామా మసీదు భక్తులతో కిటకిటలాడింది.



మీర్ ఆలం ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలతో నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

## ఘనంగా రంజాన్ పండుగ

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి**

**మీర్ ఆలం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**

2

## బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

- రూ. 20 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ప్రకటించాలి
- ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి
- పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్లో గురువారం నిర్వహించిన జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే పేరిట రూ. 20 వేల కోట్ల బీసీ సబ్ప్లాన్ పెట్టాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల

..మిగతా 2లో



## కాంగ్రెస్, బీజేపీలు రైతు వ్యతిరేక పార్టీలు

### మాజీ మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): 'కాంగ్రెస్, బీజేపీలు రైతు వ్యతిరేక పార్టీలు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది. బీజేపీ నల్ల చట్టాలను తీసుకువచ్చింది'అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ కేసీఆర్ రైతు నేస్తం అని, ఆయన చెప్పినవి, చెప్పనవి కూడా చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ చెప్పినవే చేయడం లేదని, అందుకే ఆ పార్టీపై చీటింగ్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్ద కోడూరులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, ఆ పార్టీని నమ్మి మోసపోయామని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. రూ.90 వేలకోట్ల ఖర్చుతో కేసీఆర్ విద్యుత్ వ్యవస్థను బాగు చేశారన్నారు. కేసీఆర్ పాలనలో పదేళ్లు కరువే లేదన్నారు. కాంగ్రెస్ అడుగుపెట్టింది.. మళ్లీ కరువొచ్చిందన్నారు. మళ్లీ బోర్లలో పూడిక తీసుడు.. కరెంటు మోటార్లు కాలుడు మొదలైందని విమర్శించారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లకు చురక పెడితేనే దారికొస్తారన్నారు. సమావేశం అనంతరం కార్యకర్తలకు హరీశ్‌రావు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

### మరో పదేళ్లు సీఎంగా రేవంత్ రెడ్డి.. మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

నల్గొండ, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అయిదేళ్లే కాదు మరో పదేళ్లు రేవంత్ రెడ్డి సీఎంగా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరని స్పష్టం చేశారు. తమ పార్టీలో గ్రూపులు లేవని అన్నారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తున్నామని చెప్పారు. ఏక్‌నాథ్ షిండేలను సృష్టించిందే బీజేపీ పార్టీ అని మండిపడ్డారు. కుల, మతాల మధ్య బీజేపీ చిచ్చు పెట్టాలని చూస్తుందని విమర్శించారు. ఈ మేరకు నల్లగొండలో గురువారం మీడియాతో మాట్లాడుతూ.. దళితున్ని ప్రతిపక్ష నేతగా సహించని పార్టీ బీఆర్ఎస్ అని దుయ్యబటారు. ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో తెలీదన్న హరీష్‌రావు మాటల్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌లో అయిదు గ్రూపులు ఉన్నాయని బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అనడం తప్పని అన్నారు. బీఆర్ఎస్.. హరీష్ రావు, మహేశ్వర్‌రెడ్డి నోరు అదుపులోకి పెట్టుకొని మాట్లాడాలని, కోమటిరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వాన్ని పడగొడతామన్న మాటలు బంద్ చేయాలని అన్నారు. 'ప్రతిసారి మహేశ్వర్ రెడ్డి నా పేరు ప్రస్తావన తీసుకొస్తున్నారు. బండి సంజయ్‌ను దింపి కిషన్ రెడ్డిని ఎందుకు సీట్లో కూర్చోబెట్టారో మహేశ్వర్ రెడ్డికి తెలుసా?. 39 సీట్లకే పరిమితం చేసిన బీఆర్ఎస్ లీడర్లకు జ్ఞానోదయం కావట్లేదా?. ప్రతిపక్ష నేతలు విజ్ఞతతో మాట్లాడాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస 14 సీట్లను గెలవబోతుంది' అని తెలిపారు.



## తెలంగాణలో హిందూ వ్యతిరేక ద్వేష ప్రచారం

### కాంగ్రెస్, ఎంఐఎంల హిందూ వ్యతిరేక కుట్రలు.. మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి



హైదరాబాద్, న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు కుమక్కు రాజకీయాలు చేస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. అధికార పార్టీకి అండగా ఉండడం ఎంఐఎంకు అలవాటేనని అన్నారు. గత చరిత్ర తీసుకుంటే ఇది తెలుస్తుందన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా ఎంఐఎం అటువైపే ఉంటుందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ తీసుకు వస్తానన్నా మార్పు ఏమైందని ప్రశ్నించారు. ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు.. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో మార్పు వచ్చిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మతాన్ని అడ్డం పెట్టుకొని ఎంఐఎం రాజకీయాలు చేస్తుందంటూ మండిపడ్డారు. తెలంగాణలో హిందూ వ్యతిరేక ద్వేషాన్ని రగిలిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు హైదరాబాద్ అభివృద్ధిని గాలికొదిలేశాయని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్త నాటకానికి తెర తీశాయన్నారు. ఓట్లు కోసం కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ ఎంతకైనా దిగజారతాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే తెలంగాణ బీజేపీ భారీగా లోక్‌సభ స్థానాలు గెలుచుకొంటుందని ఇప్పటికే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

# కవిత మళ్లీ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

విజయ్ నాయర్ తో వీరు సంప్రదింపులు జరిపి డీల్ కుదిర్చినట్లు ఈడీ విచారణలో గుర్తించింది. 2022 లో ఈ లిక్కర్ పాలసీ విషయమై ఎమ్మెల్సీ కవిత నివాసంలో సమావేశం జరిగిందని తేలింది. ఈ క్రమంలోనే ఇండో స్పిరిట్ వాటాపై ఆప్ నేతలతో కవితకు ఒప్పందం కుదిరింది.... రూ.100 కోట్ల ముడుపులకు బదులు ఈ వాటా ఇచ్చారని ఈడి గుర్తించింది.

సుదీర్ఘ విచారణ తర్వాత డిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పాత్రను గుర్తించిన ఈడీ ఇటీవల అరెస్ట్ చేసారు. ఆ తర్వాత డిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను కూడా అరెస్ట్ చేసారు. కవిత కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించడంతో తీహార్ జైలుకు తరలించారు. దీంతో బెయిల్ కోసం కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడా చుక్కెదురు అయ్యింది. తాము బెయిల్ ఇవ్వలేమని... ట్రయల్ కోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. ట్రయల్ కోర్టును కూడా కవిత బెయిల్ పిటిషన్ పై జాప్యం చేయకుండా విచారించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

ఇలా బెయిల్ ప్రయత్నాల్లో వున్న కవితకు సిబిఐ షాక్ ఇచ్చింది. తీహార్ జైల్లో వున్న ఆమెను సిబిఐ అరెస్ట్ చేసింది. ఇదే జైల్లో కవితను సిబిఐ అధికారులు విచారించనున్నారు. కవిత అరెస్ట్ కు సంబంధించి సిబిఐ ప్రకటన చేసింది. కవితను జైలు నుండి సిబిఐ హెడ్ క్వార్టర్ కు తరలించి రేపు(శుక్రవారం) కోర్టులో హాజరుపర్చే అవకాశాలున్నాయి... తమ కస్టడీలోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరపనున్నారు.

# బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

సమయంలో బీసీల ఓట్లు దండుకొనేందుకే కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని విమర్శించారు. వచ్చే బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని, ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బీసీలకు మండలానికో అంతర్జాతీయ స్థాయి గురుకులాల ఏర్పాటు వంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మరో మూడేళ్లలో జరగనున్న పూలే ద్విశతాద్ది ఉత్సవాల నాటికి హైదరాబాద్‌లో ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని, బీసీలకు ఇచ్చిన హామీలను నోటి మాటలకు పరిమితం చేయకుండా కాంగ్రెస్ ఆచరించి చూపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీసీల అభివృద్ధి, సంక్షేమంతోపాటు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వారికి రాజకీయ అవకాశాల కోసం బీఆర్ఎస్ మాత్రమే పాటుపడుతోందని కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలకు ఎక్కువ స్థానాలు ఇవ్వడంతోపాటు ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలకు సగం సీట్లు కేటాయించామని చెప్పారు. 75 ఏళ్ల దేశ చరిత్రలో బీసీల అభ్యున్నతిని మాటల్లో కాకుండా చేతల్లో ఆచరించి చూపామని.. పూలే ఆలోచనా విధానంలో భాగంగా వెయ్యికిపైగా గురుకులాలను ఏర్పాటు చేశామని వివరించారు. నేత, యాదవ, ముదిరాజ్, గౌడ సామాజికవర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టామని... అత్యంత వెనుకబడిన తరగతుల అభ్యున్నతి లక్ష్యంగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీలను స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్న కాంగ్రెస్‌పై బడుగు, బలహీనవర్గాలు ఆగ్రహంతో ఉన్నాయని ఎమ్మెల్సీ మధుసూధనాచారి అన్నారు. గత పదేళ్లలో సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేశారని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చెప్పారు.

## ఆర్టీఐ కింద ఎలక్టోరల్ బాండ్స్ డేటాను అందించలేం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): ఎలక్టోరల్ బాండ్స్ డేటాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల కమిషన్ కు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయం మరోసారి తెర పైకి వచ్చింది. ఆర్టీఐ చట్టం ప్రకారం ఎస్‌బీఐ ఈసీకి అందించిన ఎలక్టోరల్ బాండ్ల డేటాను వెల్లడించడానికి నిరాకరించింది. ఎలక్టోరల్ బాండ్స్ విషయంలో మరోసారి వివాదం చెలరేగింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ఎస్‌బీఐ ఈసీకి అందించిన ఎలక్షన్స్ బాండ్స్ డేటా అందివ్వాలంటూ.. ప్రముఖ ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బాత్రా దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎస్‌బీఐ ఎలక్టోరల్ బాండ్స్ డేటాను అందిచడానికి నిరాకరించింది. ఈ సమాచారాన్ని ఇవ్వలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో ఈ పూర్తి డేటా ఉండగా.. దాన్ని ఆర్టీఐ కింద అందివ్వలేమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈసీకి సమర్పించిన డేటా డిజిటల్ కాపీ కావాలని ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బాత్రా కోరారు. వ్యక్తిగత సమాచారం విశ్వసనీయమైందని.. ప్రస్తుతం ఈసీ వెబ్ సైట్లో ఉన్నా సరే ఎన్నికల బాండ్ల వివరాలను ఇవ్వలేమని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. ఆర్టీఐ చట్టంలో ఉన్న సెక్షన్ 8(1)(ఈ), సెక్షన్ 8(1)(జే) ప్రకారం.. విశ్వసనీయ, వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయలేమని ఎస్‌బీఐ పేర్కొంది. ఎన్నికల బాండ్ల కొన్నవారు, రాజకీయ పార్టీల సమాచారాన్ని బహిర్గతం చేయడం ఆయా చట్టాల పరిధిలోకి వస్తుందని వివరించింది. అయితే లోకేశ్ ఈ డేటాతో పాటుగా సుప్రీంకోర్టులో తమ కేసు వాదించడానికి సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు చెల్లించిన ఫీజు వివరాలను కూడా వెల్లడించాలని ఎస్‌బీఐని కోరారు. అయితే ఆ డేటా కూడా విశ్వసనీయ హోదాలో ఉన్నాయని, సమాచారం వ్యక్తిగతం అని పేర్కొంది.



కొత్తకోట పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## కొత్తకోట పట్టణంలో ఘనంగా రంజాన్ వేడుకలు

### ముస్లింలకు సోదరులకు శుభాకాంక్షలుతెలిపిన ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో పవిత్ర రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గురువారం కొత్తకోట పట్టణ కేంద్రంలో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ముస్లిం సోదరులు నెలరోజులపాటు కొనసాగిన రంజాన్ కటోర ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, తెలంగాణ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని పేర్కొన్నారు.అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో, సర్వమతాల సమాహారంగా, గంగాజమునా తెహజీబ్‌కు ఆలవాలంగా మార్చామని లౌకికవాద సాంప్రదాయాలను పాటిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కొత్తకోట మండల కేంద్రం లో ఉన్న ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## చెరువులు ,ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం: తాసిల్దార్ రాములు

### శిలాన్ చెరువులో అక్రమ షెడ్డును తొలగించిన రెవెన్యూ అధికారులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాజేంద్రనగర్ మండల తహసిల్దార్ బొమ్మ రాములు హెచ్చరించారు. గురువారం రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ గ్రామ శివారు లో సులెమాన్ చెరువు దగ్గర సర్వే నంబర్ 155 ప్రభుత్వ భూమి లో అక్రమంగా రేకులతో నిర్మించిన కంచెను తొలగించినట్లు రాజేంద్ర నగర్ తహశీల్దార్ బొమ్మ రాములు తెలిపినారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాముడు మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



శిలాన్ చెరువు లో అక్రమ షెడ్లను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు



ముస్లిం చిన్నారులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

## ఘనంగా రంజాన్ పండుగ

హైదరాబాద్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పాతబస్తీ మీర్ ఆలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లిం సోదరులు తరలివచ్చి గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిహెచ్ఎంసి, పోలీస్ అధికారులు ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముస్లిం మత పెద్దలకు ముస్లిం సోదరులకు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం మీరాలం ఈద్గా వద్ద రంజాన్ ప్రార్థనల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షణ చేసిన శ్రీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సి.పి హైదరాబాదు,రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ హైదరాబాద్ సిటీ పోలీస్ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ సిపి ఎల్ అండ్ ఓ విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ కమిషనర్ సిపిఆర్ హెడ్ క్వార్టర్స్ వి.సత్యనారాయణ, సౌత్ జోన్ డిసిపి సాయి చైతన్య ,ఇతర అధికారులు పాల్గొన్నారు.



హసన్ నగర్ లోని అక్బరీ ఈద్గా వద్ద నమాజు లో పాల్గొన్న శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్



ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ....

## చేవెళ్ల గడ్డ పై కాషాయం జెండా ఎగురవేస్తాం

### రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

శంషాబాద్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగురవేయడం ఖాయమని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం శంషాబాద్ మండలం లోని వివిధ గ్రామాలలో ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించిన సందర్భంగా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి ముచ్చటగా 400 సీట్లతో భారీ మెజార్టీ సాధించి సంపూర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం ఖాయమన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రత్యేకంగా మహిళలు కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. బిజెపితోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు అమలు చేయని సంక్షేమ పథకాలను కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అత్యధిక స్థానాలు విజయం సాధించి మొదటి స్థానంలో నిలవడం ఖాయం అన్నారు. మహిళలు, యువత, కార్మికులు, రైతులు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటున్నారన్నారు.



శంషాబాద్ లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి హారతులు పడుతున్న మహిళలు



సాంప్రదాయ దుస్తులతో రాజస్థానీయులు

## అత్తాపూర్‌లో ఘనంగా రాజస్థాన్ గౌరవ్ ఉత్సవ్ యాత్ర

### సాంప్రదాయ బద్ధంగా గంగౌర్ యాత్ర


రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో రాజస్థానీయులు గంగౌర్ రంగుల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం అత్తాపూర్ మహిళా మండలి ఆధ్వర్యంలో తేజస్వి నగర్ కాలనీ లోని శివ మందిర్ నుండి గంగౌర్ ఉత్సవ్ కొనసాగింది. రాజస్థానీ ఆచారాలు సాంప్రదాయం సంస్కృతి కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇక్కడ స్థిరపడిన రాజస్థానీయులు తమ సాంప్రదాయాల కు అనుగుణంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అత్తాపూర్ సీనియర్ నాయకులు మిద్దెల సురేందర్ రెడ్డి పాల్గొని రాజస్థా నీయు లకు శుభాకాంక్షలు తెలిపారు.

## తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి నిర్ణయించినట్టుగా జరిగింది

### ఆన్లైన్లో డబ్బులు పోగొట్టుకుని దొంగతనంగా చిత్రీకరించి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఎర్రబోడలోని ఓ ఇంట్లో జరిగిన చోరీ కేసును పోలీసులు చేధించారు. గురువారం ఉదయం 10గంటల సమయంలో దొంగలుపడ్డారని యువతి కేకలు వేసింది. ముసుగులు ధరించిన ఇద్దరు దుండగులు చొరబడి ఇంట్లో ఉన్న రూ.25వేలు అపహరించుకుపోయారని తెలిపింది. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా తోసేసి పారిపోయారని నమ్మించే ప్రయత్నం చేసింది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు.. క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపారు. సమీపంలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా.. ఎక్కడా చోరీ జరిగిన ఆనవాళ్లు కనిపించలేదు. దీంతో యువతిని పోలీసులు గట్టిగా నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. ఆమె చెప్పిందంతా కట్టుకథ అని తేలడంతో షాక్ అయ్యారు. ఇటీవల ఆన్‌లైన్ గేమ్స్ ఆడి రూ.25వేలు పోగొట్టుకుంది. ఆ నగదు స్నేహితుల వద్ద నుంచి తీసుకుంది. వారు...డబ్బులు తిరిగి ఇచ్చేయాలని అడగడంతో చోరీ డ్రామాకు తెరలేపినట్టు విచారణలో తేలింది. బీరువాలో దుస్తులు తానే చిందరవందరగా పడేసి గట్టిగా కేకలు వేసినట్టు అంగీకరించిందని పోలీసులు తెలిపారు.





దేవిదాస్ అగర్వాల్



దేవిదాస్ అగర్వాల్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం వ్యాన్‌లో ఎక్కిస్తున్న స్థానికులు

## ఆర్థిక ఇబ్బందులతో ఎల్ఐసి అడ్వైజర్ ఆత్మహత్య

### ఇల్లు అద్దెకు కావాలని వెళ్లి పదవ అంతస్తు పై నుంచి దూకి బలవన్మరణం

బుద్వేల్, ఏప్రిల్11(ప్రభాత ఉదయం) : ఆర్థిక ఇబ్బందుల కారణంగా గురువారం సాయంత్రం ఓ వ్యక్తి ఉప్పర్ పల్లి చౌరస్తాలో గల హాపీ హోమ్స్ ఫోర్చునా అపార్ట్మెంట్స్ 10వ అంతస్తు పైనుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి . ఉప్పు గూ డ నివాసి దేవిదాస్ అగర్వాల్ ( 55 ) ఎల్ఐసి లో అడ్వైజర్ గా పనిచేస్తాడు . అతనికి భార్య ఆశాకిరణ్ అగర్వాల్, కుమారుడు మహదేవ్ అగర్వాల్ లు ఉన్నారు. ఉప్పుగూడ లో ఉన్న సొంత ఇంటిని విక్రయించి దేవిదాస్ అగర్వాల్ తన మకాం ను రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి బస్తి ఎల్లమ్మ టెంపుల్ వద్దకు మార్చాడు. అద్దె ఇంట్లో ఉంటున్నారు . ఇంటికి సంబంధించిన డబ్బులను కుమారుడు మహదేవ్ అగర్వాల్ ఖర్చు చేసేసాడు. దీంతో మనస్థాపనకు గురైన దేవిదాస్ అగర్వాల్ కుమారుడిని ప్రశ్నించగా మహదేవ్ అగర్వాల్ తండ్రితో గొడవపడ్డాడు. మానసికంగా కృంగిపోయిన దేవిదాస్ అగర్వాల్ గురువారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటికి వచ్చి ఉప్పర్ పల్లి చౌరస్తాలో ఉన్న హ్యాపీ హోమ్స్ ఫోర్చునా లో ఇల్లు అద్దె కు కావాలని సెక్యూరిటీ వద్ద చెప్పాడు. అందుకు సెక్యూరిటీ వాళ్ళు అపార్ట్మెంట్ లో పనిచేసే బాబుతో ఫోర్చునాలో పదవ అంతస్తులో ఖాళీ ఉన్న ఇంటిని చూపించండి అని చెప్పారు. దేవిదాస్ అగర్వాల్ పదవ అంతస్తులో ఇల్లును చూశాడు. అనంతరం ఆయనకి ఇల్లు చూపించిన బాబు తాళం వేస్తుండగా, పదవ అంతస్తు పైనుంచి దేవిదాస్ కిందికి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న స్థానికులు కుటుంబ సభ్యులకు, అత్తాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీ కి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే వనస్తాపాన్ని గురైన దేవిదాస్ ఆత్మహత్య చేసుకున్నాడని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు.



పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న పి అండ్ టి కాలనీవాసులు

## రంజాన్ పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సన్మానం

### పి & టి కాలనీ సోషల్ వర్క్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

బండ్లగూడ, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ ) పండుగ సందర్భంగా పి, టి కాలనీ సోషల్ వర్క్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కాలనీ ప్రతినిధి అబ్దుల్ హఫీజ్ ఖాన్ ఇంటి వద్ద పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేసి షిర్కుర్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఎన్ టి కాలనీ సోషల్ వర్క్స్ అధ్యక్షుడు సయ్యద్ ఫిరాసద్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ హఫీజ్ ఖాన్ , చైర్మన్ మొహమ్మద్ షఫీ, అసోసియేషన్ మెంబర్స్ ఆరిఫ్ , కుత్బుద్దీన్, జావిద్, జఫర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గద్వాలలో భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం)ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను జోగుళాంబ గద్వాల జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల కఠోర ఉపవాస దీక్షల అనంతరం గురువారం రంజాన్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈద్ అల్ ఫితర్ పర్వదినం సందర్భంగా మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలతో వేలాదిమంది ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పవిత్రతను చాటి చెప్పారు. రంజాన్ సందర్భంగా గద్వాల పట్టణంలోని ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలకు వేలాది మంది ముస్లింలు తరలివచ్చారు. చిన్నా పెద్దా అన్న తారతమ్యం లేకుండా కుటుంబ సభ్యులంతా కొత్త బట్టలు ధరించి, భక్తిభావంతో ప్రార్థనలకు వచ్చారు. ఈ ప్రార్థనలలో మత గురువులు మత పెద్దలు, ముత్తువలిలు రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి, విశిష్టత గురించి బోధనలు నిర్వహించారు. ముస్లింల జీవితంలో రంజాన్‌కు ఎంతో ప్రాధాన్యత కలదని, ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ రంజాన్ మాసంలో ఆవిర్భవించిందన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటించాలన్నారు. గద్వాల్ పట్టణం ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ ప్రార్థనలకు జడ్పీ చైర్ పర్సన్ సరిత, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ప్రార్థనల సందర్భంగా ఈద్గా మైదానం వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.



ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లిం చిన్నారులు



ముస్లిం సోదరులతో ఆ లింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్



వెంకటేశ్వర కాలనీలో జ్యోతిరావు పూలే కు నివాళులర్పిస్తున్న దళిత నేతలు



జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పుష్పాంజలి ఘటిస్తున్న యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటరమణ



రాజేంద్రనగర్లో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న తోకల శ్రీనివాసరెడ్డి



సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పిస్తున్న ఏఐఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాములు



సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే కు పుష్పాంజలి ఘటిస్తున్న రిటైర్డ్ ఏఎస్ఐ గోల్కొండ యాదయ్య



జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

## సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసిన జ్యోతిరావు పూలే: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసిన జ్యోతిరావు పూలే ఆశయాల కోసం సమాజంలో ప్రతి ఒక్క రు భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ కళాశాల వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పూలే ఉత్సవాల వ్యవస్థాపక అధ్యక్షులు కే కృష్ణమాచారి ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలే 198 జయంతి ఉత్సవాలకు ఆయన పాల్గొని పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి రచయిత మహాత్మా జ్యోతి రావు పూలే సంఘసంస్కర్తగా సామాజికవేత్తగా సమాజానికి చేసిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యులు కొలను సుభాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, నాయకులు డి సత్యనారాయణ ముదిరాజ్, రఘు ముదిరాజ్, రఘు గౌడ్, రాఘవేందర్ యాదవ్, రాపోలు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన డిప్యూటీ కమిషనర్ రవికుమార్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్ పుష్పాంజలి ఘటించారు .ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ... సుమారు 200 ఏళ్ల క్రితమే సమాజంలో అసమానతలు ఉన్నాయని వాటిని తొలగించడానికి విద్యాభివృద్ధితోనే సాధ్యమవుతుందని విద్య అభివృద్ధి కోసం జ్యోతిరావు పూలే కృషి చేశారన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే ఆశయాల కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## అణగారిన వర్గాల హక్కుల కోసం.. వారి బానిసత్వ విముక్తి కోసం పోరాడిన ధీరోదాత్తుడు జ్యతీరావ్ పూలే:

### ఏఐఎఫ్బి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

ఎల్బీనగర్, ఏప్రిల్11(ప్రభాత ఉదయం) అణగారిన వర్గాల హక్కుల కోసం.. వారి బానిసత్వ విముక్తి కోసం పోరాడిన ధీరోదాత్తుడు జ్యతీరావ్ పూలే అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాములు యాదవ్ కొనియాడారు. గురువారం సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాములు యాదవ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ... సమగ్ర ఆధునిక అవగాహన కలిగిన జ్యోతిరావు పూలే అన్నారు. సమానత్వం.. సమ సమాజం కోసం దాదాపు రెండు శతాబ్దాల క్రితమే నడుం బిగించిన ఘనుడాయన అన్నారు. కట్టుబాట్ల సమాజంలోనే ఆధునిక భావాలను అమలు చేసి, సామాజిక మార్పు కోసం అనితర కృషి చేసిన మహత్తర శక్తి అతను. అన్ని వర్ణాలు, అన్ని వర్గాలు ఏకతాటిపైకి వచ్చినప్పుడే... మానవ సమాజం ఉన్నత స్థితికి చేరుకోగలదని సంకల్పించిన ధీరోదాత్తుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు.

## సమ సమాజ స్థాపన కోసం జ్యోతిరావు పూలే కృషి మరువలేనిది: రిటైర్డ్ ఏఎస్ఐ గోల్కొండ యాదయ్య

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) సమ సమాజ స్థాపన కోసం జ్యోతిరావు పూలే కృషి మరువలేనిదని భవాని కాలనీ మాజీ అసోసియేషన్ అధ్యక్షులు,రిటైర్డ్ ఎస్సై గోల్కొండ యాదయ్య అన్నారు. గురువారం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని రాజేంద్రనగర్ ప్రభుత్వ కళాశాల వద్ద గల ఆయా విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ. విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి జరుగుతుందని ఆలోచించి విద్యాభివృద్ధి పునాదులు వేశారన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాల కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజేంద్రనగర్ మండలం మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు కొలను సుభాష్ రెడ్డి, దళిత నేతలు శ్రీరాములు, కనకమామిడి జంగయ్య, పచ్చ నర్సింగరావు, రాజేంద్రనగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి,ఉమా రెడ్డి, ఉమామహేశ్వరి, రఘు ముదిరాజ్, ఝాన్సీ రెడ్డి, కోరని శ్యా, రాపోలు సత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు కె శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



పూలే జయంతి వేడుకలకు కాలికి గాయంతో వచ్చి శాసన మండలి మాజీ చైర్మన్ కె. స్వామి గౌడ్ తో కరణం యాదయ్య ముదిరాజ్



పూలే జయంతి వేడుకలలో నాయకులు

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



రాజేంద్రనగర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కె. కృష్ణమాచారి, పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దళిత నాయకుడు పోతురాజు యాదయ్య మాదిగ

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం): బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని వెంకటేశ్వర కాలనీ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు అవునూరి బాబు రావు అన్నారు. మహాత్మ జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం వెంకటేశ్వర కాలనీ చౌరస్తాలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.... సామాజిక విప్లవకారుడు దేశంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని గుర్తు చేశారు. సమానత్వం, మహిళా సాధికారత , విద్యను పెంపొందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు ఆయన మార్గంలోనే మన పయనం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జోగి రవి, లింగని కృష్ణ, డాక్టర్ పి రమేష్ , ఎం కుమార్ యాదవ్, లింగని రాజు, రామారావు, ఆదిమూల చంద్రశేఖర్, అనిల్ కుమార్, కతల్ వెంకటరమణ, భీమ్ రావు, వెంకటస్వామి బాలస్వామి ,నరేష్, అరుణ్, నరేష్, మొగులయ్య, వెంకటేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే నేటి సమాజానికి మార్గదర్శకం:రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ

రాజేంద్రనగర్,ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం):సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే. సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన ఆయన జీవితం భావి తరాలకు ఆదర్శనీయమని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వెంకటరమణ తెలిపారు.గురువారం మహాత్మా జ్యోతి భా పూలే జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన సూచించారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలదండ వేసి పుష్పాంజలి ఘటించారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు,బోధన,బోధనేతర సిబ్బంది,ఆయా సంఘాల నాయకులు కూడా బాబు పూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.

## జ్యోతిరావు పూలే ఆశయాల కోసం ముందుకు సాగాలి: రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) సంఘసంస్కర్త విద్యకు పునాది వేసిన జ్యోతిరావు పూలే ఆశయాల కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ లో జ్యోతి రావు పూలే జయంతి సంద్భంగా అయన విగ్రహానికి బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే , కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ... సమాజంలో ఉన్న అస్పృశ్యతలను తొలగించడానికి జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిది అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. ఈ కార్ర్యమంలో బిజెపి నాయకులు సి బుచ్చిరెడ్డి,జ్యోతి రావు పూలే కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త: సీనియర్ నాయకులు బాల పోచయ్య

### ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమాచారీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని సీనియర్ నాయకులు బాల పోచయ్య కొనియాడారు. గురువారం రాజేంద్ర నగర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వద్ద మహాత్మా జ్యోతి రావు పూలే ఫౌండర్ చైర్మన్ కృష్ణమా చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు బాలపొచ్చయ్య పాల్గొన్నారు. సందర్భంగా బాలపో చయ్య మాట్లాడుతూ... సమాజ హితం కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో,బంగిశ్రీనివాస్ , రాపోలు సత్తయ్య , ముద్దగౌని భాస్కర్ గౌడ్ , పచ్చ శ్రీనివాస్ , బోయ రమేశ్ , మధుబాబు , శ్రీనివాస్ గౌడ్ , సంజయ్ , భీమయ్య , పవన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే: సిపిఎం నాయకులు కురుమయ్య

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి జరుగుతుందని విద్యకు పునాదులు వేసి ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిఎం. కుర్మయ్య అన్నారు. గురువారం సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎం. కుర్మయ్య మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే మన భారతవానికి గొప్ప నాయకులు, సంఘ సేవకులు చదువు లేక జీవిస్తున్న ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చారన్నారు. పేద ప్రజలందరికీ చదువుండాలని తనతో పాటు జీవిత భాగస్వామి సావిత్రిబాయికి చదువు నేర్పించి, స్త్రీ పురుషులందరికీ చదువు సమానంగా ఉండాలని పనిచేసిన నాయకులన్నారు. సిపిఎం పార్టీ రాజేంద్ర నగర్ మండల కమిటీ సభ్యులు జిఎం గట్టయ్య అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ... ప్రస్తుతం దేశంలో క్లిష్ట పరిస్థితి ఉన్నాయని అన్నారు. బిజెపి మోడీ పాలనలో దేశ సంపాదన పెట్టుబడిదారులకు అదాని, అంబానీ ఇంకా అనేక మంది బడా పెట్టుబడిదారులు ఇప్పటికైనా మేల్కొని జరగబోయే లోకసభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి జి.చైతన్య పార్టీ నాయకులు ఏ.వెంకటస్వామి, ఎం. బాలస్వామి, బి.వెంకట స్వామి, జి.అనసూయ, ఎం.రేణుక, తిరుమల్, జి.చరణ్, జి.సరిత ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

## విద్యకు పునాదులు వేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే: టిడిపి నేత మ్యాడం రామేశ్వరరావు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) విద్య కోసం నిరంతరం కృషిచేసి అనాధలువేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వరరావు అన్నారు. గురువారం రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టిడిపి నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిరావు పుల్లె జయంతి కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ,అత్తాపూర్ డివిజియన్ అధ్యక్షులు ఏ బాల్ రాజ్ , అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏ క్రిష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద శాసన మండలి మాజీ చైర్మన్ కె. స్వామీ గౌడ్ తో పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య



జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు





# ఘనంగా పోచమ్మ దేవాలయం వార్షికోత్సవం

## భక్తులతో కిటకిటలాడిన దేవాలయం

### మొక్కలు చెల్లించుకున్న భక్తులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ పోచమ్మ దేవాలయం ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు గురువారం కన్నులపండువగా జరిగాయి. ఆలయంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో పూజించారు. పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. పోచమ్మ అమ్మవారి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా దేవాలయం ఆవరణలో వేద పండితులు యజ్ఞ హెూమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయ పూజారులు అందించిన తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఉదయం నుండే స్థానిక నాయకులు అమ్మవారిని దర్శనానికి వచ్చి పోచమ్మ తల్లికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....ప్రజలు ప్రతి ఒక్కరూ చెడు మార్గాలను వీడి భక్తి భావంతో సన్మార్గంలో మెలగాలని సూచించారు.ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా పోచమ్మ తల్లి నిలిచిందన్నారు. సాయంత్రం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో సూర్యనారాయణ, గద్దె యాదగిరి, వర్కాల చందు, కోట శ్యామ్, నరేందర్, కోట పవన్, గోపాల్, ప్రభాకర్, కాల రాజు, యుగేందర్, అమృతమ్మ, లక్ష్మమ్మ, రాధికా, సునీత, మమత, లక్ష్మి, ఇందిరా, ధన లక్ష్మి, మంగమ్మ, మహెష్ పంతులు తదితరులు పాల్గొన్నారు.



మార్కండేయ నగర్ పోచమ్మ ఆలయ వార్షికోత్సవ పూజల్లో పాల్గొన్న కాలనీవాసులు

## ప్రజలకు జలమండలి ఉచిత నీటి సరఫరా కేంద్రాలు

### రాజేంద్రనగర్ లో 10 కేంద్రాల ఏర్పాటు

### ప్రజల సద్వినియోగం చేసుకోవాలి: మేనేజర్ రామ్ నర్సింహారెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) జలమండలి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 10 ఉచిత మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాజేంద్రనగర్ బుద్వేల్ సెక్షన్ జలమండలి మేనేజర్ రామ్ నర్సింహారెడ్డి తెలిపారు. గురువారం నగర ప్రజలకు వేసవిలో ఉచిత మంచినీటి సరఫరా అందించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రయాణికులు, విద్యార్థులు రహదారి పొడవున వెళ్లే వారికి మంచి నీటి సరఫరా అందించాలని లక్ష్యంతో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవిలో మండుటెండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో జలమండలి ఏర్పాటు చేసిన మంచినీటి కేంద్రాల వద్ద దాహార్తిని తీర్చుకోవాలని ఆయన సూచించారు.



జలమండలి ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని ప్రారంభించిన మేనేజర్ రామ్ నరసింహా రెడ్డి

# అల్లా దయతో ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవాలి



రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



ముస్లింలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, చిత్రంలో నాగర్కర్నూల్ ఎంపీ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### పంటలు బాగా పండి ప్రజలు రైతులు సంతోషంగా జీవించాలి

### గద్వాల ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) అల్లా దయతో ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం రంజాన్ పండుగ పురస్కరించుకుని గద్వాల పట్టణ కేంద్రంలో రాఘవేంద్ర కాలనీ లో గల ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి , నాగర్ కర్నూల్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొనిరంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో జీవించేలా అల్లాను ప్రార్థించాలని ముస్లిం సోదరులను కోరారు. తెలంగాణ రాష్ట్రం గద్వాల ప్రాంతంపై అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గద్వాల్ మండలం గోనుపాడు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, గద్వాల పిఎసిఎస్ చైర్మన్ సుభాన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్ కుమార్ జడ్పిటిసి రాజశేఖర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి మురళి నరహరి శ్రీనివాసులు విష్ణుప్రియ దౌలు, పట్టణ అధ్యక్షులు గోవింద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుని, అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి



### డాక్టర్.జి.రంజిత్ రెడ్డి ..

### ప్రతి కార్యకర్త సానికుడిలా పని చేసి చేవెళ్ల ఎం.పి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి..

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్...

కూకట్‌పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలను కోరారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.టి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్ పల్లి డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఎల్లప్పుడు తాము ఉంటామని, రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన నేపథ్యంలో శేరిలింగంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత తనదని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి చేవెళ్ల పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడిదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్, మాజీ కార్పొరేటర్లు భాను ప్రసాద్, జనకిరమరాజు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి, నాయకులు రఘునాథ్ యాదవ్, మైపాల్ యాదవ్, నల్ల సంజీవ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సత్యం గౌడ్, కృష్ణ ముదిరాజ్, వీరేందర్ గౌడ్, కావూరి ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, మనేపల్లి సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, సురేష్ నాయక్, నగేష్ నాయక్, బాష్పక నాగమణి, యాదగిరి, విద్య కల్పన, ఏకాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, సురేష్ రాథోడ్, డివిజన్ నాయకులు దినేష్, తిరుపతి, గోపాల్, ప్రభకర్, రాజు, వెంకట్ కుమార్, నాగుల మల్లేష్, పరుశురాం, దుర్గ రావు, సుధాకర, బొల్లం యకయ్య, రమేష్, రాఘవులు, దండే శ్రీనివాస్ రావు, సందీప్, పట్వారీ శశిధర్, బసంత్ రాజ్, వెంకన్న, నవీన్ రెడ్డి, కిషన్ రావు, శ్రీలక్ష్మి, సుజాత, మమత, మనెమ్మ, శ్రీదేవి, రమాదేవి, దుర్గారాణి, సూర్య ప్రకాష్ రావు, వల్లి రమణ, లక్ష్మీ దేవి, కృష్ణవేణి, విజయ రెడ్డి, అనురాధ, శిరీష, పద్మావతి, దుర్గ, దేవి, వేంకటేశ్వరి, శ్రీనివాస్ రెడ్డి, యెల్ల రెడ్డి, యాదగిరి, సునీల్ కుమార్, హరీష్, రాజు, సులోచన, లక్ష్మీ, ప్రభావతి, మేరీ, రెహ్మాన్, శివ, రామారావు, రూబెన్, రాయుడు, ఎస్.ఎం.కుమార్, శ్రీనివాస్, రాజా, మాజర్, గోపాల్, ప్రభాకర్, అరవింద్, శ్రీహరి, శేఖర్, హరిబాబు, శ్రీనివాస్ రెడ్డి, కన్నా రావు, ఆంజనేయులు, ప్రభాలక్ష్మి, పోశాల రాజు, బండా శ్రీకాంత్ రెడ్డి, గోపాల రాజు, మోహన్ రావు, రాజు, కొఠారి వెంకటేష్, కొండల్ రావు, శ్రీకాంత్, వినయ్, గణేష్, హరిబాబు, అరవింద్, భాస్కర్, శ్రీధర్, ఎస్.వి.రావు, సుధాకర్ రెడ్డి, సందీప్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, గోపాల్, నవీన్ రెడ్డి, అనిల్ యాదవ్, పిఎస్వీ కిరణ్, చాణిక్య, సురేందర్, ప్రభాకర్, రాఘవులు, సంతోష్ రెడ్డి, కుమార్, రూపేష్, రవి, వెంకటేష్, రాం రెడ్డి, శశి, నాగిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ నారాయణ, హనుమత్ చారి, హరనాథ్ గౌడ్, మహిళలు, యువకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లా దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి: జెడ్పి చైర్మన్ సరిత

### గద్వాల ఈద్గా వద్ద రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరిత తిరుపతయ్య,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్



రంజాన్ పండుగ ఉత్సవాలలో ప్రసంగిస్తున్న జడ్పీ చైర్మన్ సరిత



రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) గద్వాల పట్టణంలోని ప్రధాన ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గద్వాల జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ సరిత మాట్లాడుతూ... పవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి,మనలో నూతన ఉత్సాహాన్ని నింపాలని అల్లా దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగ ముస్లిం మిత్రులందరు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం మైనారిటీ సోదర,సోదరీమణులకు ఈద్గా వద్ద జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంజాన్ ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ బాబు,అమరావాయి కృష్ణారెడ్డి,గట్టు కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు ఇసాక్, డిటిడిసి నర్సింహులు, లత్తిపురం వెంకట్రామి రెడ్డి, ఎల్లప్ప, పులిపాటి వెంకటేష్,నరహరి గౌడ్, పూడూర్ కృష్ణ,నాగేంద్ర యాదవ్, కొటేష్,నాగరాజు,శ్రీమన్నారాయణ,బొట్టు సుధాకర్,తుమ్మల నర్సింహులు,మాల మహానాడు శ్రీను,భాస్కర్ యాదవ్,నాగ శంకర్, తుమ్మల నర్సింహులు,జమ్మిచేడు సురేష్,యూసుఫ్,అడ్వకేట్ షాఫీవుల్లా,ఇక్బాల్, ఖలీమ్, పిఎన్ఆర్ జగదీష్, కరాటే సత్యం, కొత్త గణేష్,కుంటలు రవి, వెంకటస్వామి ఆచారి,కిషోర్, మోహన్ యాదవ్, జమ్మిచేడు రాము,రవి,తదితరులు ఉన్నారు.

# కుల మతాలకు అతీతంగా జరుపుకునే పర్వదినం రంజాన్



### భిన్నత్వ సమాహారంలో ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం:టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం.

కూకట్‌పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం) పవిత్ర రంజాన్ పర్వదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లోని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండీ మొయిజ్, ఫిరోజ్ గూడా లోని షేక్ అబ్దుల్ రహీమ్ (ఇమ్ము), బాలాజీ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బషీర్ భాయ్, మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, బాలాజీ నగర్ డివిజన్ లోని అల్లాఉద్దీన్, జహీర్ గార్ల నివాసాలలో వారిని, వారి కుటుంబ సభ్యులను పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముస్లిం సోదరులు 30 రోజుల పాటు నిష్టమైన ఉపవాస ద్దీక్షలు చేస్తూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర మాసం అంత ఆరాధనలకు ధార్మిక చింతనలకు దైవభక్తికి క్రమశిక్షణకు మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి దోహద పడుతుందని అభిప్రాయపడ్డారు. అందుకు ఇఫ్తార్ విందులు మరింత ఆదర్శంగా నిలుస్తాయి అన్నారు. సోదర భావంతో కలిసిమెలిసి పండుగలను చేసుకోవాలని అన్నారు. తెలంగాణాలో పండుగ వేడుకలు ప్రజల మధ్య సఖ్యత, సోదర భావాన్ని పెంచే దిశగా దోహదం చేస్తున్నాయని, ప్రతీ పండుగ ఉత్సవాల్లో అన్ని వర్గాలు పాలుపంచుకుని సామరస్య వాతావరణాన్ని ద్విగుణీకృతం చేయాలనీ కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని మతాలను సమాన గౌరవం ఇవ్వడం ఆయా మతాలలో ప్రతీ పేద కుటుంబానికి ఆసరాగా నిలబడడం జరిగిందని అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో వివరించారని, రాష్ట్రంలో ప్రజలను కులాల వారీగా మతాలవారీగా విడదేసేందుకు ఓట్ల పార్టీలు ముందుకు వచ్చాయని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేవెళ్లలో భారీ మెజార్టీతో గెలుస్తా: ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



భారీ ర్యాలీతో బిజెపి ప్రచారం



ప్రజలకు అభివాదం చేస్తున్న చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి




కార్యాలయం ప్రారంభిస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చిత్రంలో డాక్టర్ ప్రేమ్ రాజ్

### గ్రామాలన్నీ కాషాయమయం

### ఊరూరా బీజేపీలోకి చేరికలు-కొండా

### శంషాబాద్ లో కాషాయమయమైన బిజెపి దళం

శంషాబాద్, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజార్టీతో కైవసం చేసుకుంటామని బిజెపి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బిజెపి ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా రాజేంద్రనగర్ నియోజవర్గం శంషాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ భారతీయ జనతా పార్టీకి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు పెరుగుతోందన్నారు. చేవెళ్ల లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని అన్ని గ్రామాల్లో బీజేపీ బలం పుంజుకుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో తాను విజయం సాధించబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి పట్ల సొంతపార్టీలోనే వ్యతిరేకత పెరుగుతోందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రంజిత్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని సహించలేక వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తనకు మద్దతు తెలుపుతున్నారన్నారు. రంజిత్ రెడ్డి కోళ్లు, దానా స్కాంలు చేశారని ఆరోపించిన కాంగ్రెస్ నాయకులే సిగ్గులేకుండా ఆయనకు టికెట్ ఇచ్చారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇక దేశం మొత్తం నరేంద్ర మోదీ హవా కొనసాగుతోందని ఆయన చెప్పారు. అయితే మోదీ ప్రభంజనాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ %--% ఎంఐఎం పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సారి రాష్ట్రంలో 12 స్థానాల్లో బీజేపీ స్పష్టమైన ఆధిక్యంతో గెలుపుబోతోందన్నారు. హైదరాబాద్ లో కూడా బీజేపీ అభ్యర్థి మాధవీలత గెలుపు ఖాయమన్నారు. శంషాబాద్ మండలంలోని రాయన్నగూడ, నానాజీపేట్, కాచారం, జుక్కల్, ఆలికోల్ తండా, పెద్దాశాపూర్, మదన్ పల్లి, మదన్ పల్లి పాత తండా, పాలంకోలే, పిల్లోనిగూడ, పెద్దతూప్రాన్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాదయాత్రలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బిజెపి కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, నాయకులు జగన్, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ సుష్మ

# శంషాబాద్‌లో సంబరంగా రంజాన్

శంషాబాద్,ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం) రంజాన్ వేడుకలను శంషాబాద్ లో ముస్లింలు హిందువులు కలిసి సంబరంగా జరుపుకున్నారు. ముస్లింలు గురువారం ఉదయం సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు వారిని కలిసి ఈద్ ముబారక్ తెలియజేశారు. కౌన్సిలర్లు మొహమ్మద్ జహంగీర్ ఖాన్. మైనార్టీ నాయకులు రఫీ ఖాదిరి. అంజాద్. తాజ్ బాబా. మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్. తదితరులను టిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి ఈద్ ముబారక్ తెలియజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా. మున్సిపాలిటీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్. కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్.అజయ్. బదురు నాయక్. పార్టీ నాయకులు తోకల మురళి యాదవ్. దేవరంపల్లి బుచ్చిరెడ్డి. కోనమోల శ్రీనివాస్ .జ్ఞానేశ్వర్ యాదవ్. శ్రీనివాస్ ముదిరాజ్. తోటరాములు. ప్రసాద్. సురేష్ ముదిరాజ్. పగడాల శ్రీనివాస్ గౌడ్. సునీత దయానంద్.శ్రీకాంత్ రెడ్డి. హనుమంతు. తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రైస్తవులకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుంది: దీపక్ జాన్



పాస్టర్లనుద్దేశించి మాట్లాడుతున్న దీపక్ జాన్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రేమీల



బైబిల్ సందేశాలను అందచేస్తున్న రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మల్లా



ప్రార్థన చేస్తున్న రెవరెండ్ డాక్టర్ కె. నతానియెల్



రెవరెండ్ కె సుందర్ పాల్



పాస్టర్ సోమారం రాజు

బుద్వేల్, ఏప్రిల్11(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సంఘాలకు, విశ్వాసులకు అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ లోని ఆగాపే ప్రేయర్ టెంపుల్ లో ఆ చర్చ్ పాస్టర్ సోమారం రాజు ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ కె. నతానియెల్ అధ్యక్షతన జరిగిన పాస్టర్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. క్రిస్టియన్ విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఉన్నాయని, విదేశీ విద్య చదువుకునాలనే వారికి రూ.20 లక్షల వరకు ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు . చర్చిలకు సరైన పత్రాలు ఉంటే వాటి నిర్మాణాల కోసం ప్రభుత్వం సహకారం అందజేస్తుందన్నారు. అర్హులైన వారికి వాహనాల రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ సలహాదారులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మల్ల బైబిల్ సందేశాలను అందజేశారు. కాపరి బాధ్యత ఎలా ఉండాలి అనే వివరాలను తెలియజేశారు . కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రేమీల, రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ కె. సుందర్ పాల్, శంషాబాద్, మొయినాబాద్ మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సేతు, రెవరెండ్ ఎం. ఎం సామ్యూల్, నియోజకవర్గ పాస్టర్లు, పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాలో బిజెపి కీలక నేతలు పార్టీకి రాజీనామా

### చక్రం తిప్పిన జితేందర్ రెడ్డి



నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్11 (ప్రభాత ఉదయం) ఆర్ఎస్ఎస్ భావాలు కలిగి బిజెపి పార్టీలో సంవత్సరాలపాటు పార్టీ పటిష్టత కోసం పనిచేసిన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రతంగ పాండు రెడ్డి, మక్తల్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన జలంధర్ రెడ్డి,బిజెపి పట్టణ అధ్యక్షులు రఘురామయ్య గౌడ్ బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాలు చేసినట్లు లేఖను బిజెపి ప్రెస్ మీడియా, సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అయితే వీరిద్దరి ప్రాథమిక పార్టీ సభ్యత్వానికి సంబంధించిన రాజీనామా అంశానికి దారి తీసిన పరిస్థితులు ఏమై ఉంటాయో తెలియాల్సి ఉంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో వీరిద్దరి రాజీనామా జిల్లాలో చర్చనీ అంశమైంది. పట్టణ అధ్యక్షులు రఘురామయ్య గౌడ్ బిజెపి జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్ కు రాజీనామా లేఖను పంపగా.... మాజీ జిల్లా అధ్యక్షులు రతంగపాండు రెడ్డి రాష్ట్ర పార్టీ కమిటీకి తన రాజీనామా లేఖను పంపించారు. మాజీ బీజేపీ నేత, ప్రస్తుత కాంగ్రెస్ ఢిల్లీ ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి బిజెపి నేతలు పార్టీకి రాజీనామా చేయడంలో చక్రం తిప్పినట్లు సమాచారం. త్వరలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సమాచారం.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.